క్లుప్తంగా

మరోసారి 'పీఆర్టీయూ' రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా చంద్రయ్య



మడికొండ: హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాజీపేట మండలం మడికొండ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మన్నె చంద్రయ్యను మరోమారు రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కాగా, తన ఎన్నికకు సహకరించిన పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఉమాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ, తదితరులకు మన్నె చంద్రయ్య కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.

నేటి నుంచి రైల్వే సంఘ్ రిలే నిరాహార దీక్షలు

కాజీపేట రూరల్: రైల్వే కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి గురువారం వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు రైల్వే సంఘ్ లోకో రన్నింగ్ బ్రాంచ్ వర్కింగ్ చైర్మన్ రాజ్‌కుమార్, హెడ్ క్వార్టర్ బ్రాంచ్ చైర్మన్ నర్సింగరావు ఆదివారం తెలిపారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్ (ఎన్ఎఫ్ఐఆర్) అండ్ జాయింట్ ఫోరం ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పిలుపు మేరకు నాలుగు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని వర్తింపజేయాలనే డిమాండ్‌తో దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. రిలే నిరాహార దీక్షల్లో జంక్షన్‌లోని అన్ని బ్రాంచీల రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ నాయకులు పాల్గొనాలని కోరారు.

21న ఓసిటీ రెసిడెంట్స్ అసోసియేషన్ ఎన్నికలు



కాశిబుగ్గ: ఈనెల 21న గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ ఓసిటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈమేరకు ఓసిటీలో ఆదివారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పాత కమిటీని రద్దు చేసి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 17న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, 18న నామినేషన్ల పరిశీలన, 19న ఉపసంహరణ, సాయంత్రం 5 గంటలకు అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, 21న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఎన్నికలు, అనంతరం లెక్కింపు ఉంటుందని వివరించారు. ఈ కమిటీ కాల పరిమితి 2ఏళ్లు ఉంటుందని పేర్కొన్నారు.

నవనీతకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధకురాలు ఎ.నవనీతకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. అనలసిస్ ఆఫ్ హైపర్బాల్మెన్స్ ఫినఫెట్ బేస్డ్ డిజిటల్ సర్క్యూట్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి నవనీతకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాల డాక్టర్ భిక్షాలు పర్యవేక్షణలో నవనీత తన పీహెచ్‌డీ పూర్తిచేశారు. హైదరాబాద్‌లోని ఎంజీఐటీలో ఈసీఈ విభాగంలో ఆమె అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

ఆత్మస్థైరానికి కరాటే దోహదం

ఖిలా వరంగల్: విద్యార్థులు చదువుతోపాటు కరాటే నేర్చుకోవాలని, కరాటే.. ఆత్మస్థైరానికి ఎంతగానో దోహదపడుతుందని డాక్టర్ జయుడు సూచించారు. వరంగల్ రైల్వేగేట్ శాంతినగర్‌లోని రాజశ్రీగార్డెన్‌లో పర్ఫెక్ట్ పంచ్ కరాటే స్కూల్ వరంగల్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం జరిగాయి. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై కరాటే పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే కరాటే శిక్షణ తీసుకుంటే భవిష్యతులో ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని వివరించారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలతోపాటు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కరాటే పోటీల చీఫ్ ఆర్గనైజర్ రవి, చంద్రశేఖర్, పోలీస్ అకాడమీ కరాటే కోచ్ సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'సుధానగర్ బోర్డు' మాయం

- చరిత్ర ఆనవాళ్లు కనుమరుగు
- శిథిలావస్థలో కాలనీ కల్వర్టు
- రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యం
- పట్టించుకోని అధికారులు, పాలకులు



అధ్వానంగా ఉన్న కాలనీలోని కల్వర్టు



సుధానగర్ బోర్డు కూడలి ప్రాంతం

హన్మకొండ చౌరస్తా: హైదరాబాద్‌లో కోఠి, దిల్‌సుఖ్‌నగర్ అంటే తెలియని వారు ఉండరు. అలాగే, వరంగల్‌లో మండిబజార్, హనుమకొండలో సుధానగర్ అంటే తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. సుధానగర్ బోర్డు అంటే ఓ ల్యాండ్‌మార్క్. సుమారు ఐదారు దశాబ్దాల క్రితమే సుధానగర్‌లోని నాలుగుదారుల వద్ద పెద్ద బోర్డును ఏర్పాటు చేశారు. కాలక్రమేణా ఆ బోర్డే పట్టణానికి ల్యాండ్ మార్క్‌గా మారింది. ఇప్పటికీ సుధానగర్ బోర్డ్ పక్క గల్లీ, ఎదురుగా గల్లీ అని చెబుతున్నారు.

రెండేళ్ల క్రితం మాయమైన బోర్డు

సుధానగర్ బోర్డు రెండేళ్ల క్రితం మాయమైన విషయంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూ, కొత్తగా మరొకటి ఏర్పాటు చేయాలని అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో నగరంలోని అనేక కొత్త కాలనీలకు కొత్తగా నామకరణం చేస్తూ డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేశారు. చరిత్ర, ఐకాన్‌లా భావిస్తున్న సుధానగర్ బోర్డును మాత్రం విస్మరించారు.

రోడ్డు ప్రమాదాలు సర్వసాధారణం



గత కొన్నేళ్లుగా అశోకా జంక్షన్ నుంచి అమృత టాకీస్ మీదుగా ఆటోలను వన్‌వే చేయడంతో సాయంత్రం అయిందంటే చాలు సుధానగర్ ప్రాంతం రద్దీగా ఉండేది. గుడిబండల్ నుంచి అమృత టాకీస్ వరకు ఇరుకైన రోడ్డు ఉంది. సుధానగర్ బోర్డు వద్ద కల్వర్టు శిథిలావస్థకు చేరి ఇనుపచువ్వలు బయటికి తేలి ప్రమాదకరంగా మారాయి. దాంతో రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి.

\- గూడూరు వేణుప్రసాద్, సుధానగర్

సుధానగర్ బోర్డు ఏర్పాటు చేయాలి



సుధానగర్ బోర్డ్ అంటే ఒక ఐకాన్‌లా ఉండేది. నగరంలోనే ఈ ప్రాంతానికి ఓ ప్రత్యేకత ఉంది. హనుమకొండకు కొత్తగా వచ్చే వారికి సుధానగర్ బోర్డ్ అంటే ఇట్టే అర్థమయ్యేది. అంతటి చరిత్ర కలిగిన బోర్డును తొలగించిన విషయంపై స్థానికులందరు అనేకసార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. కొత్త బోర్డు ఏర్పాటు చేయాలని కోరినా ఎవరూ పట్టించుకోలేదు.

\- సుద్దపాటి పున్నంచందర్, సుధానగర్

శిథిలావస్థలో కల్వర్టు

ల్యాండ్‌మార్క్ లాగా చెప్పుకుంటున్న బోర్డు విషయం ప్రజలను కలిచివేస్తుంటే, నాలుగు దారుల కూడలి అయిన సుధానగర్ కల్వర్టు శిథిలావస్థకు చేరింది. సుమారు 50ఏళ్ల క్రితం మోరీపై కల్వర్టు నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పుడు కల్వర్టుపై కంకరతేలి గుంతలుపడడంతో పాటు ఇనుపచువ్వలు బయటికి తేలి ప్రమాదకరంగా మారాయి. దాంతో ఈ కూడలిలో రోజూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

విద్యారణ్యపురి/హన్మకొండ: పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. హనుమకొండలోని రాంనగర్‌లో రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఆర్‌సీటీఏ) భవనంలో సంఘం అధ్యక్షుడు పులి సారంగపాణి అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం (పెన్షనర్ల డే) ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షనర్ల భవన్ శాశ్వత పరిష్కారం కోసం సహకారం అందిస్తానని చెప్పారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించి, పీఆర్‌సీ, ఈహెచ్ఎస్ సదుపాయాలు కల్పించాలని కోరారు. మొదటి తేదీనే పెన్షన్ విడుదల చేసి, పీఆర్సీ, డీఏలు ఇవ్వాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు పులి సారంగపాణి మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం ఉచిత వైద్య సహాయం వంటి సేవలను పటిష్టం చేయాలన్నారు. అనంతరం, 2009లో ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానించారు. క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్యనారాయణరావు, సలహాదారులు అంపశయ్య నవీన్, నర్సింహారెడ్డి, బాధ్యులు డాక్టర్ ఎస్‌వీఎస్.చారి, కృష్ణమూర్తి, ప్రభాకర్ ప్రకాశ్, తూపు రాణి సీతారాం, నర్సింహారెడ్డి, వాసం శ్రీనివాస్, అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కేయూ క్యాంపస్: అణగారిన వర్గాలను విద్యకు దూరం చేసే జాతీయ నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీస్ ఇన్‌చార్జ్ రెహమాన్ డిమాండ్ చేశారు. ఈనెల 12న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమేరకు చలో పార్లమెంట్ వాల్ పోస్టర్లను కాకతీయ యూనివర్సిటీలోని పరిపాలన భవనం వద్ద ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగాన్ని కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయాలని కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్, జిల్లా నాయకులు వేల్పుల చరణ్‌యాదవ్, బాధ్యులు కుశాల్, జ్యోతిక, అమూల్య, ఆజాద్, కుమార్, రమేష్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే..



కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు

మడికొండ: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లేందుకే వికసిత భారత్.. సంకల్ప్ యాత్ర కార్యక్రమం అని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. నోడల్ ఆఫీసర్ మడికొండ యూనియన్ బ్యాంకు మేనేజర్ చుక్క వంశీ ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో వికసిత భారత్.. సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ శాఖ అధికారులతో సహకారంతో కేంద్ర ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధిజరిగేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ మహేందర్‌రావు, డాక్టర్ నవీన, కృషి విజ్ఞాన కేంద్ర వెటర్నరీ సైంటిస్ట్ శశాంక్, ఏఈఓ భరత్, యూనియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ గీత, బీజేపీ నాయకులు పొనగోటి వెంకట్‌రావు, గడ్డం మహేందర్, కందుకూరి బాలరాజు, వస్కుల మౌళి, గడ్డం శ్రీధర్, కిరణ్, బైరపాక వెంకటేష్, దారావత్ సునీల్, దార ధనుంజయ్, దుపెల్లి అరవింద్, చట్ల అజయ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



కాజీపేట: నూతన సంవత్సర క్యాలెండర్‌ను కాజీపేట 61వ డివిజన్ వడ్డెపల్లి ట్యాంక్‌బండ్‌పై వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఆవిష్కరించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎ.రవీందర్ రెడ్డి, బి.రాజేశ్వర్ ఆధ్వర్యంలో క్యాలెండర్లను సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోశాధికారి కైలాస్ అగర్వాల్, మెజీషియన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సహకార సంఘం క్యాలెండర్..



హన్మకొండ కల్చరల్: విశ్వబ్రాహ్మణ పరస్పర సహాయక సహకార పరపతి సంఘం –2024 సంవత్సర క్యాలెండర్‌ను హనుమకొండలోని ఆదర్శ లా కళాశాలలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ, ఆదర్శ లా కళాశాల చైర్మన్ బూర విద్యాసాగర్ గౌడ్, పరపతి సంఘం అధ్యక్షుడు సిద్దోజు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవాచారి, కోశాధికారి మట్టివాడ బ్రహ్మచారి, ఉపాధ్యక్షుడు శ్రీపాద సుధాకర్ రావు, కార్యవర్గ సభ్యులు రాగి కరుణాకర్, చిలుపూరి శ్రీధర్, ఏటూరి శేఖర్, పుప్పాల ఆంజనేయులు, తంగెళ్లపెల్లి జయసేన, పెండోట చక్రపాణి, సారంగపాణి, సదానందచారి, రాజ్‌కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్..

ఖిలా వరంగల్: వరంగల్ 39వ డివిజన్ జన్మభూమి జంక్షన్‌లో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం స్టేట్ కన్వీనర్ పంజా రాంబాబు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ సిద్దం రాజు హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కంచెర్ల శివ, వేల్పుల సునీల్‌యాదవ్, శ్రీకాంత్, దేవరకొండ పరమేశ్వర్, శంకర్, నర్సింగరావు, బాలు, కరుణాకర్, రాజు, శ్యామ్, కోటి, సాంబరాజు, రంజిత్, సాయికుమార్, కిరణ్, రాజు, హరీష్, కార్తీక్, అఖిలేష్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ప్రేమలో స్వార్థం ఉండదు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

విద్యారణ్యపురి: దివ్యాంగుల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం –2024 క్యాలెండర్‌ను హనుమకొండలోని పీఆర్‌టీయూ భవనంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల ప్రేమలో స్వార్థం ఉండదని కొనియాడారు. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తూ వివిధ రంగాల్లో దివ్యాంగులు రాణిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో దివ్యాంగుల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బిల్ల మహేందర్, బాధ్యులు నున్న నరసమ్మ, బోనగిరి రాములు, డాక్టర్ లక్కిరెడ్డి సత్యం, ఆత్మకూరి రామకృష్ణ, వల్లపురెడ్డి వాసుదేవరెడ్డి, కడుదల సోమన్న, స్వరూప, మిట్టపెల్లి శివాజీ, ఉమారాణి, చిగురు మామిడి రాజమౌళి, ఫసియొద్దీన్, నారాయణరెడ్డి, కుమారస్వామి, చేరాలు, తిరుపతిరావు, సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చెరువులు, కుంటలను పరిరక్షించాలి



మాట్లాడుతున్న పిట్టల కుమారస్వామి

మామునూరు: మత్స్యకారుల జీవనాధారమైన చెరువులు, కుంటలను పరిరక్షించాలని అల్లీపురం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బుస్స వెంకటేశ్వర్లు, కులపెద్దలు కోరారు. అన్యాక్రాంతమవుతున్న వీరోజు కుంటను అధికారులు కాపాడాలని సూచించారు. ఖిలా వరంగల్ మండలం అల్లీపురం గ్రామ శివారు సర్వే నంబర్ 110లోని వీరోజుకుంటను ముదిరాజ్, మత్స్యపారిశ్రామిక సంఘం కార్మికులతో కలిసి సంఘ కార్యవర్గ ప్రతినిధులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆక్రమణకు గురువుతున్న వీరోజుకుంటను పరిశీలించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బొల్ల బాబు, గుర్రం లక్ష్మీనారాయణ, శీలం సాంబయ్య, బండి మోహన్ బాబు, లక్క కుమారస్వామి, గుర్రం ఉపేందర్, యాదగిరి, పిట్టల సాంబయ్య, బొల్ల రాజు, కేశబోయిన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

'ఆరె కుల వేదిక'ను పటిష్టం చేయాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వేదిక నాయకులు

హన్మకొండ: ఆరె కుల విద్యావంతుల వేదికను పటిష్టం చేయాలని వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. హనుమకొండ ఇందిరానగర్‌లోని తన స్వగృహంలో ఆదివారం జరిగిన కార్యాలయంలో ఆరెకుల విద్యావంతుల వేదిక –2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరెకుల విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి, సలహాదారులు పేర్వాల లింగమూర్తి, అస్నాల శ్రీనివాస్, మేకిరి దామోదర్, మారిజోడు నరసింహారావు, నాయకులు బాబురావు, అశోక్, శ్రీనివాస్, డాక్టర్ సంజీవ్, నాగరాజు, యుగంధర్, తిరుమల్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

'భగీరథ' విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు

హన్మకొండ చౌరస్తా: సగర కుల మూల పురుషుడు భగీరథ మహర్షి కాంస్య విగ్రహాన్ని హనుమకొండ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని సగర (ఉప్పర) సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సీత కమలాకర్ కోరారు. హనుమకొండ కుమార్‌పల్లిలోని సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం నూతన సంవత్సర (2024) క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగర కులస్తులు ఐకమత్యంతో ఉంటూ రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చెప్పారు. మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, కార్పొరేటర్ గుంటి శ్రీనివాస్, నాయకులు రవీందర్, సతీష్, అరుణ్‌కుమార్, దుర్గాప్రసాద్, సుధాకర్, శంకర్, రమేష్, మల్లేషం, వెంకన్న పాల్గొన్నారు.

రెడ్డి పరపతి సంఘం బలోపేతానికి కృషి



సమ్మేళనంలో పాల్గొన్న మహిళలు

హసన్‌పర్తి: రెడ్డి పరపతి సంఘం పటిష్టతకు కృషి చేస్తానని రెడ్డి సంఘం అధ్యక్షుడు బిల్లా ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రెడ్డి పరపతి సంఘం సమ్మేళనం ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పరపతి సంఘం సభ్యులకు పది గ్రాముల చొప్పున బంగారు నాణేలను అందించారు. పరపతి సంఘంలో కొత్త సభ్యులను తీసుకోవాలని సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు వీసం రవీందర్‌రెడ్డి, కోశాధికారి తిరుపతిరెడ్డి, కార్యవర్గ సభ్యులు వీసం సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గంజి భద్రి నారాయణరెడ్డి, పాకాల తిరుమల్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, సంజీవరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మదిలో చెరగని ముద్ర



నివాళులర్పిస్తున్న ఆలయ అర్చకులు

కాజీపేట: ఒకే ప్రాంగణంలో 29 దేవతామూర్తులకు ఆలయాలను నిర్మించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మదిలో చెరగని ముద్రవేసిన అనంత మల్లయ్య జ్ఞాపకాలు తమను వెన్నంటే ఉంటాయని పండితుడు త్రిగుళ్ల శ్రీనివాస్ శర్మ అన్నారు. కాజీపేట 62వ డివిజన్ విష్ణుపురి కాలనీలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయ సమావేశ మందిరంలో భక్తులు ఆదివారం అనంత మల్లయ్య సంస్మరణ సభను ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి ఆలయ అర్చకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మకు అన్ని విషయాల్లోనూ అండగా ఉంటామని భక్తులు హామీ ఇచ్చారు.

ఇంటింటికీ అక్షింతల పంపిణీ



కాజీపేట: అయోధ్య శ్రీరామ అక్షింతల కలశాలతో కాజీపేట పట్టణంలో ఆదివారం హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు ఊరేగింపు నిర్వహించారు. పురవీధుల్లో ఉన్న ఆలయాల్లో అక్షింతలకు మరోమారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు అక్షింతలను అందజేశారు. బాపూజీనగర్ కూరగాయల మార్కెట్ నుంచి సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల వరకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రావుల విద్యాసాగర్, కొత్త రవితో పాటు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మడికొండ: మడికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997 –1998లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం రాజారం గ్రామంలోని రిసార్ట్‌లో ఆదివారం జరిగింది. పాతికేళ్ల తర్వాత ఒక చోట కలుసుకొని నాటి మధుర జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. యోగక్షేమాలను పరస్పరం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆటపాటలతో సందడిగా గడిపారు. ఈ సందర్భంగా గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడ్డం శ్రీహరి, తిరుపతి, రఘు చందర్, మోహన్‌లాల్, రాజన్‌బాబు, విజయ్, వెంకటస్వామి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

లారీ సప్లయర్స్ సంక్షేమానికి కృషి



పుష్పగుచ్ఛం అందజేస్తున్న సత్యనారాయణ

ఖిలా వరంగల్: లారీ సప్లయర్స్ అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించి, వారి సంక్షేమానికి కృషి చేస్తానని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. హనుమకొండలోని రామ్‌నగర్‌లో కొండా మురళిని లారీ సప్లయర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా సత్యనారాయణ, సభ్యులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబర్, సాంబయ్య, దాసరి నాగరాజు, కిషోర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు ఘన సన్మానం



విద్యారణ్యపురి: టీఎన్‌జీఓఎస్ భవన్‌కు ఆదివారం విచ్చేసిన జర్నలిస్టులు తీన్మార్ మల్లన్న, సుదర్శన్, రజనీకాంత్‌ను టీఎన్‌జీఓఎస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓఎస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికిల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు మెయిస్ లక్ష్మీప్రసాద్, జిల్లా నాయకులు సలీం, రాజమౌళి, సురేష్, రాజేష్ఖన్నా, భరత్, అనూప్, హరినాథ్, రాజేశ్వర్‌రెడ్డి, భగవాన్, మల్లేశం, నవీన్, శ్రీనివాస్, ఉదయ్‌భాస్కర్, దాస్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ ఆవిష్కరణ

విద్యారణ్యపురి: స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) డైరీ, జీఓ పుస్తకం, క్యాలెండర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుతో కలిసి సంఘం బాధ్యులు ఆదివారం హనుమకొండలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధులిమాయే, నాగరాజు, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమునూరు రాంబాబు, బాధ్యులు బీ.రవి, సుధాకర్‌రెడ్డి, మనోహర్, రమేష్, గణపతి, కిషన్ పాల్గొన్నారు.